ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
బుధవారం 14 జనవరి 2026

## షటిల్ టోర్నీ విజేతలకు బహుమతులు

పులివెందుల,జనవరి 13, ప్రభాతవార్త :



పులివెందుల పట్టణంలో వైయస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా రాజేష్ మరియు విజయ్ ( సెటిల్ రాకర్స్) ఆధ్వర్యంలో పులివెందుల మండల స్థాయిలో జరిగిన షటిల్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ముగిశాయి. పులివెందుల మండలం నుంచి పలు జట్లు పోటీలలో పాల్గొన్నాయి.మండల స్థాయిలో జరిగిన షటిల్ టోర్నమెంట్ పోటీలో ప్రథమ బహుమతిని మల్లి, భరత్, రెండో బహుమతిని విజయ్, గోపి, మూడో బహుమతిని రాజేష్, ప్రకాష్ నాలుగోవ బహుమతిని క్రాంతి, అలిపీర , ఐదో బహుమతిని రఫీ,అరుణ్ ఆరో బహుమతి హరి, మురళి గెలిచారు విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వేలూరు శ్రీనివాస్ రెడ్డి టోర్నమెంట్ స్పాన్సర్ కావేటి అంజనప్ప సెటిల్ స్టేడియం ప్రెసిడెంట్ కాజా వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ సెటిల్ కోచ్ దాసు మెదలగు వారు పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలుజట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాలుడిని ఢీకొన్న వాటర్ క్యాన్ ఆటో

గాలివీడు, జనవరి 13(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జాహ్నవ్ భద్ర(2) అనే బాలుడిని వాటర్ క్యాన్ ఆటో ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమంగా మారడంతో వెంటనే బాలుడిని మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల కథనం మేరకు పేరంపల్లి గ్రామం కోటగాడపల్లెకు చెందిన పూజ స్టోర్ నిర్వాహకులు వీరభద్రయ్య, కళ్యాణి దంపతులు స్థానిక బాలికోన్నత పాఠశాల వద్ద గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వీధిలో నివాసం ఉంటున్నారు. మంగళవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో క్యాన్ వాటర్‌తో వచ్చిన ఆటో చోదకుడు నాయక్ ఆటో వెనుక వైపు ఉన్న బాలుడి పైకి ఆటోను నిర్లక్ష్యంగా తోలడంతో బాలుడికి తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో వెళ్లాడు. వెంటనే బాలుడిని తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న రాష్ట్ర యువజన, క్రీడా, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకుని బాలుడిని పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

సౌకర్యాల ముసుగులో

# వసూళ్ల దందా..

- అక్రమాలకు కేరాఫ్ పులివెందుల హాకీ కోచ్
- డబ్బులిస్తే ఒకే లేకుంటే వేధింపులు
- పులివెందుల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వసూల్ రాజా..
- గూగుల్ పే, ఫోన్ పే ల వేదికగా వసూళ్లు



పులివెందుల లోని జాతీయ స్థాయి హాకీ స్టేడియం

పులివెందుల, జనవరి 13 ,ప్రభాతవార్త :

జాతీయ హాకీ క్రీడకు కేర్ ఆఫ్ చిరునామ పులివెందుల హాకీ స్టేడియం. దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి ఎంతో మహోన్నత ఆశయంతో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను నిర్మించారు. వైయస్సార్ చేసిన అభివృద్ధిని కొనసాగిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోట్ల రూపాయలు వెచ్చించి జాతీయస్థాయి పోటీలు నిర్వహించే లాగా టర్ఫ్ మ్యాట్‌తో అభివృద్ధి చేశారు. ఎక్కడి నుంచో వచ్చి పులివెందులకు వచ్చిన కోచ్ హాకీ బ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నాడు అనటంలో ఎటువంటి సందేహం లేదు. పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ క్రీడా మైదానంలో క్రీడాకారుల భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన సదరు కోచ్ కాస్తా సౌకర్యాల ముసుగులో అక్రమ వసూళ్ల చేస్తూ తన దందాకు అడ్డాగా మార్చుకున్నాడు అన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. పులివెందుల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పని చేస్తున్న హాకీ కోచ్‌గా సౌకర్యా ల పేరుతో విద్యార్థు లు, క్రీడా కారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాడు. వాట్సాప్ గ్రూప్ నందు సదరు కోచ్ మన పిల్లల ప్రాక్టీస్ చేసుకుంటున్న హాకీ కోర్టు గత కొద్దీ నెలలుగా వాటర్ పంపులు పనిచేయడం లేదు అలాగే పవర్ సరఫరా కూడా రావడం లేదు గ్రౌండ్ యొక్క పరిస్థితి బాగాలేదు. ఇక్కడ ఉన్న సమస్యలపై ఇదివరకే పై అధికారులకు చెప్పడం జరిగింది అయినా కూడా ఎవరు స్పదించడం లేదు ఇలానే నీళ్ల లేకుండా ఉంటే హాకీ కోర్ట్ పాడైపోయే అవకాశం ఉంది. మన పిల్లకి ప్రాక్టీస్ చేసుకోవడం కూడా చాలా ఇబ్బందికరంగా మారుతుందనీ అందుకే పిల్లల తల్లి దండ్రులకి అందరికి విజ్ఞప్తి మనం అందరం మన పిల్లల కోసం క్రీడా మైదానాన్ని బాగుచేసుకోవాలి దానికి మీ అందరి సహకారం అన్ని విధాలుగా ఉండాలి దయచేసి అందరు ఆలోచించండి అంటూ మెసేజ్ పెట్టడంతో ఇదే నిజమేనేమో ఎక్కడ కోచింగ్ ఆగిపోతుందో అన్న భయంతో విద్యార్థుల తల్లి దండ్రులు ఒక్కొక్కరు వేల రూపాయలు కోచ్ కి వేసినట్టు సమాచారం.

### డబ్బులిస్తే ఒకే.. లేకుంటే వేధింపులు..

ఏ విద్యార్థి అయిన తన అడిగిన సొమ్ము ఇవ్వకపోతే శిక్షణ, జట్టు ఎంపిక, పోటీలకు అవకాశం వంటి అంశాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరికైన చెబితే ఆ విద్యార్థి భవిష్యత్ ఆగిపోయినట్టే అని అందుకే బయటకు చెప్పలేక పోతున్నామని పలువురు క్రీడాకారులు వాపోతున్నారు. డబ్బులు ఇవ్వలేని విద్యార్థులను శిక్షణలో పక్కన పెట్టడం, మానసికంగా వేధించడం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 'వసూల్ రాజా' రాజ్యం ప్రభుత్వ సదుపాయాలతో ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో శిక్షణ అందించాల్సిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో, కోచ్ ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నాడన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. హాకీ శిక్షణ పేరుతో నెల నెలా డబ్బులు తీసుకోవడమే కాకుండా, సౌకర్యాల పేరుతో మోటార్లు పైపు లైన్లు దెబ్బ తిన్నాయి అంటూ మొత్తాలు వసూలు చేస్తున్నాడని సమాచారం. గూగుల్ పే, ఫోన్ పే వేదికగా వసూళ్లు నగదు కాకుండా గూగుల్ పే, ఫోన్ పే వంటి డిజిటల్ చెల్లింపుల ద్వారానే డబ్బులు వేయించుకున్నట్టు ఇంకా ఇవ్వండి అని హుకుం జారీ చేసినట్టు ఆరోపణలు మరింత సంచలనం సృష్టిస్తున్నాయి. దీనికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లు, లావాదేవీల వివరాలు బయటకు వచ్చి నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని క్రీడా వర్గాలు అంటున్నాయి. అనకాపల్లిలో కూడా ఈ కోచ్ పై ఆరోపణలే అనకాపల్లిలో హాకీ కోచ్ గా పనిచేసే సమయంలో కూడా ఈ కోచ్ వ్యవహారం పై పలు ఆరోపణలు వచ్చాయి.కోచింగ్ వచ్చే విద్యార్థి యొక్క తల్లి తో వివాహేతర సంబంధం పెట్టుకొని ఉండటంతో ఆమె భర్త కోచ్‌ను కొట్టడానికి వెళ్లగా పంచాయతీ స్టేషన్ వరకు వెళ్ళింది. మళ్ళీ పెద్దలు సమస్యను పంచాయతీ చేసిం కేసు లేకుండా చేశారని సమాచారం. అంతే కాకుండా అక్కడ పని చేసే చిరు వ్యాపారి ఆయన ఒక మహిళతో కూడా వివాహేతర సంబంధం పెట్టుకొన్నట్లు ఈ విషయాలన్నీ ఆదికారులకు తెలిసి కోచ్ నుంచి తప్పించినట్టు తెలిసింది. ఆరోపణలు వచ్చిన చర్యలు తీసుకొని డి ఎస్ డీ వో పులివెందుల హాకీ కోచ్ అధికారులకు తెలియకుండా అనధికారికంగా మరమ్మ త్తులని చెబుతూ వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారికి తెలిసినా కూడా చర్యలు తీసుకోలేదని ఎవరి అండతో వసూలు చేస్తున్నాడో అన్న సందేహాలకు పూర్తి బలాన్ని చేకూరుస్తున్నాయి.ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్ ఈ వ్యవహారంపై తక్షణమే క్రీడాశాఖ అధికారులు స్పందించి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే క్రీడాకారుల భవిష్యత్తుతో చెలగాటం ఆడినట్లేనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భావి తరాలకు సంక్రాంతి గొప్పదనాన్ని తెలిపేలా పండుగ

### జనసేననేత ఎల్లటూరి శ్రీనివాసరాజు

రాజంపేట జనవరి 13 ప్రభాతవార్త



ఎద్దుల బండిలో ఎల్లటూరు శ్రీనివాసరాజు

సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సంక్రాంతి గొప్పదనాన్ని తెలిపేలా పండుగ ఉండాలనీ రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం ప్రాంగణంలోని పొలాల్లో ఆయన ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఎద్దుల బండి పై కొరడా ఝులిపించి సాంప్రదాయంగా సందడి చేశారు. భోగి మంటల కార్యక్రమంలో జనసేన శ్రేణులు పాల్గొన్నాయి. జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గాన్ని అనుసరిస్తూ "మన రాజంపేటలో సంక్రాంతి వేడుకలు" అనే కార్యక్రమాన్ని సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా అన్నదాతను గౌరవించే విధంగా కాడిని పూజించి కనుమ పండుగ గుర్తొచ్చే విధంగా మొదలు పెట్టారు. తదుపరి చెడు అంతం కావాలని భోగిమంట కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సేవా తత్పురులకు, సంఘ సేవకులకు, ఉపాధ్యాయులకు, విశ్రాంత మిలటరీ ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా కాకర్ల రాముడు సంక్రాంతి పండుగను ఉద్దేశించి దాని విశిష్టత గురించి ప్రసంగించారు.

## రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి తమ ధ్యేయం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..

చిన్నమండెం, జనవరి 13 ప్రభాతవార్త:



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రజల కష్టాలు వింటూ వినతులు స్వీకరిస్తూ ముందుకు వెళుతున్నారు. మంగళవారం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు విన్నవించేందుకు వందల సంఖ్యలో ప్రజాదర్బార్ కు తరలివస్తున్నారు. అన్నమయ్య జిల్లా నలు మూలల నుంచి ప్రజలు ఉదయం 9:00 గంటలకే మంత్రి నివాసానికి చేరుకుని వినతి పత్రాలు సమర్పించారు. ప్రజలు చెప్పే ప్రతి సమస్య ఓపికగా వింటూ వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అప్పటికప్పుడే సమస్యలు పరిష్కరించడం జరుగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు విశేష కృషి చేయడం జరుగుతోందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసి నియోజకవర్గాన్ని ఊహించని విధంగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలను గుర్తించి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ నూతన పెన్షన్లు, ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రివర్యులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండాస్తు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# అంబరాన్ని అంటుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు





జమ్మలమడుగు, జనవరి 13, ప్రభాతవార్త:

గండికోట ఉత్సవాలు 2026 లో భాగంగా మూడో రోజు మంగళ వారం ప్రారంభం అయిన కార్యక్రమాల కోలాహలం. రఘుకుల తిలకా రామ...అంటూ...సాగిన జానపద గానం.. సంక్రాంతివచ్చిందే .... తుమ్మెద అంటూ.. మహిళలు కోలాటం తో సంక్రాంతి పండుగను ముందుగానే గుర్తు చేశారు. జమ్మలమడుగు అమ్మాయిలు చేసిన డాన్స్ ఆకట్టుకున్నది. గండి కోట ఉత్సవాలను తిలకించేందుకు విచ్చేసిన సందర్శకులు, పర్యాటకులు. ఉత్సవాలను తిలకిస్తున్న ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తదితరులు పెద్ద ఎత్తున పర్యాటకులు. గండికోట వైభవం వారి చరిత్ర, రాజ వంశం వివరాలు,సహజ సిద్ధంగా ఉన్న పెన్నానది గండికోట కు రక్షణ నిలిచిన అంశం. గండికోట చరిత్ర,వారి రాజసం, యుద్ధపటిమ,తదితర అంశాలను సౌండ్ అండ్ లైట్ షో ద్వారా సవివరంగా తెలియజేశారు.

### సందర్శకులను, పర్యాటకులను ఆకట్టు కొంటున్న డోమ్.

గండికోట వైభవం ను 3 డి షో చూసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్న పర్యాటకులు. గండికోట చరిత్రను కళ్ళ ముందు ఆవిష్కరించిన 3డి షో 3డి షో లో గండి కోట వైభవం ను తిలకించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి. గండి కోట ఉత్సవాలు 2026 లోగండి కోట చరిత్ర వారి రాజ వంశం గురించి 3 డి షో ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారి కుటుంబ సభ్యులు తిలకించారు. గండికోట ఉత్సవాలు భాగంగా గండికోట చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే.. చిత్రకాలా పోటీల్లో.. చిత్ర లేఖనం, పెన్సిల్ ఆర్ట్, పెయింటింగ్ ద్వారా.. చిత్రీకరించిన చిత్రాలను ప్రత్యేక స్టాళ్లలో ప్రదర్శించడం జరిగింది. ఈ చిత్రాలు సందర్శకులను ప్రత్యేకంగా ఆలోచింపజేయడమే కాకుండా ఆకట్టుకుంటున్నాయి.

### మిమిక్రీ ఆర్టిస్ట్ శివాజీ రెడ్డికి ఘన సన్మానం

కడుపుబ్బ నవ్విస్తూ పెద్దలు,పిల్లలు మిమిక్రీని ఆస్వాదించారు. నందమూరి తారక రామారావుతో మిమిక్రీ ప్రారంభించి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తరువాత చిరంజీవి,బాలకృష్ణ ల వాయిస్, కృష్ణం రాజు, నాగార్జున,కమెడియనులు వాయిస్ ను మిమిక్రీ చేసి అందరినీ అలరించారు శివాజీ రెడ్డి. మిమిక్రీ ఆర్టిస్ట్ శివాజీ రెడ్డిను ఘనంగా సన్మానించిన ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,రాజంపేట సబ్ కలెక్టర్ భావన. ప్రేక్షకులు కరచాల ధ్వనుల ద్వారా శివాజీ రెడ్డిని సత్కరించారు ఈ కార్యక్రమంలో నాయకులు భూపేష్ రెడ్డి,జిల్లా అధికారులు,పెద్ద ఎత్తున పర్యాటకులు పాల్గొన్నారు.







## అధిక ఛార్జీలపై కఠిన చర్యలు

రాయచోటి టౌన్ జనవరి 13 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ తెలిపారు. గత ఐదు రోజులుగా ఆర్టిజిఎస్ ర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫెర్ మానిటరింగ్ టిమ్స్ ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24 గంటలు హెల్ప్‌లైన్ నెంబర్ - 92816 07001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులుగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన (13) బస్సులపై కేసులు నమోదు చేసి ..130000 జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధనలు ఉల్లంఘించిన 2 బస్సుల పై కేసులు నమోదుచేయడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి కే. ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

మదనపల్లెక్రైమ్, జనవరి 13 ప్రభాతవార్త.



మదనపల్లి రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సీఐ రవి నాయక్, ముదివేడు ఎస్సై మధు రామచంద్రుడు లు తెలిపారు. సీఐ రవి నాయక్, ఎస్ఐ మధు రామచంద్రుడు మంగళవారం మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో డిఎస్పీ మహీంద్రా సూచనలతో ముదివేడు ఎస్ఐ కి అందిన సమాచారంతో కురబలకోట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నాగల రాళ్ళ వద్ద పోలీసులు దాడులు నిర్వహించగా, ముగ్గురు వ్యక్తులు గంజాయి వికరిస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద రెండు కిలోల గంజాయి సీజ్ చేశామన్నారు. మదనపల్లి పట్టణం మేదర్ వీధికి చెందిన తరుణ్, కురుబలకోట మండలం తెట్టు గ్రామం చింతమాకులపల్లి కు చెందిన టి నాగరాజా, మదనపల్లి రామారావు కాలనీకి చెందిన సయ్యద్ వల్లి లతో పాటు అరకులో గంజాయిని సరఫరా చేస్తున్న వ్యక్తి పైన, మరికొందరు విక్రేతలపైన కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ప్రస్తుతం ముగ్గురిని అదుపులోకి తీసుకోగా మిగిలిన వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ మధురామచంద్రడు, ఐడి పోలీసులు ప్రసాద్, వెంకటేష్, చక్రి తదితరులను సిఐ అభినందించారు. వారికి రివార్డుల కోసం ఎస్పీ సిఫారస్ చేసినట్లు సీఐ తెలిపారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి

### టిడిపి అసెంబ్లీ ఇన్ఛార్జ్ జగన్మోహన్ రాజు

రాజంపేట జనవరి 13 ప్రభాతవార్త



సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న జగన్ రాజు

అనారోగ్య సమస్యలతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్రాజు అన్నారు. మంగళవారం రాజంపేట మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నేతలతో కలిసి ఆయనపంపిణీ చేశారు. 5,25,670 ల సీఎం సహాయనిధి చెక్కులను నేరుగా బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేశారు.రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అనారోగ్య సమస్యలు,ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా చేయూతను ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేద ప్రజల ఆరోగ్య సమస్యల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ముఖ్యమంత్రి నిరంతరం ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారని తెలిపారు.అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపశమనాన్నిస్తుందని చమర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేడికొండ రవికుమార్, దగ్గుబాటి వెంకటేశ్వర్లు, కరీం,ముల్లగూర సుబ్రహ్మణ్యం నాయుడు, సుబ్బరాజు, సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

పీలేరు జనవరి 13 ప్రభాతవార్త:





పీలేరు కర్నూలు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. మంగళవారం రాత్రి పీలేరు మండలం, పొంతల చెరువు క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద వివరాలు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. కె.వి పల్లి మండలం, నూతన కాలువ పంచాయితీ, సికెఆర్ పల్లికి చెందిన పఠాన్ అస్లాం (28), మున్నా(27) బుల్లెట్ వాహనంలో పీలేరుకు వ్యక్తిగత పనిపై వచ్చి తిరిగి ఇంటికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. మృతుడు అస్లాం ఇటీవలే కువైట్ నుంచి వచ్చాడని, 20 రోజుల క్రితం రాయవరం కు చెందిన ముంతాజ్ తో వివాహమైందని సమాచారం. అస్లాం ఘటనా స్థలంలోనే మృతి చెందగా మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. తీవ్రంగా గాయపడిన మున్నా ను 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి, పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి రుయా హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ మేరకు సీఐ యుగంధర్ పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కరీముల్లా మృతదేహానికి శ్రద్ధాంజలి

**సిద్ధవటం, జనవరి13 ప్రభాతవార్త:**



సిద్ధవటం దిగువపేటలో నివాసమున్న కరిముల్లా మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ సోమవారం రాత్రి మృతుని స్వగృహంలో పార్థివ దేహానికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సాను భూతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం ఆకులవీధిలో తన స్వగృహంలో మంగళవారం మాట్లాడుతూ కరీముల్లా మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉండి తన సహాయ కార్యక్రమాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు విజయ్, గంగయ్య, షేక్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలకు బహుమతులు

**కలసపాడు, జనవరి 13 ప్రభాతవార్త:**

కలసపాడు సంక్రాంతి సంబరాలకు వర్కింగ్ జర్నలిస్టులు అందరూ క్రికెట్ సంబరాలు చేసుకున్నారు. గెలుపొందిన వారికి ఒకటో బహుమతి, రెండవ బహుమతులను వాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి అందజేశారు. వారికి జర్నలిస్టులు అందరూ సన్మాన కార్యక్రమం చేశారు. అంతేకాకుండా వైయస్సార్ పార్టీ ఎస్ యు లీడర్ బాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి దూసుకుపోవాలని విలేకరులు తెలిపారు.

## 12వ మఠాధిపతిగా శ్రీ వెంకటాద్రి స్వామి





**బ్రహ్మంగారిమఠం జనవరి 13 ప్రభాతవార్త:**

భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రచించిన శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంకు మంగళవారం సాయంత్రం పూర్వపు మఠాధిపతి జేష్ఠ కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి 12వ మఠాధిపతిగా బాధ్యతలు చేపట్టారు కందిమల్లాయపల్లె పుర ప్రజలు, కుటుంబ సభ్యులు, భక్తుల, స్థానిక నాయకులు, మధ్య మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ధార్మిక పరిషత్ పంపిన నియామకం పత్రంపై సంతకం చేయించారు. మఠాధిపతిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం భక్తులను ఉద్దేశించి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ పూర్వం మఠాధిపతి మా తండ్రిగారైన వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి 2021 మే నెలలో కరోనా సమయంలో శివైక్యం చెందారు అనంతరం మఠాధిపతి నియామకం కోసం మఠాధిపతి పెద్ద కుమారునిగా నియమం కోసం నేను ముందుకు రాగా మా తమ్ముడు వీరభద్రయ్య స్వామి, మా పినతల్లి మారుతి మహాలచమ్మ లు వీరునామ పత్రాలు పేరుతో పోటీపడ్డారు మాజీ ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి అప్పటి దేవదాయ శాఖ అధికారుల కృషి చేసిన ఇరువురు వినుకోలేదు ఎప్పుడూ లేనివిధంగా మఠాధిపతి నియమం కోసం చివరకు హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది నాలుగేళ్ల తర్వాత కోర్టు ధార్మిక పరిషత్తుకు అప్పజెప్పడంతో ధార్మిక పరిషత్తు భక్తుల వినతిని స్వీకరించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బ్రహ్మంగారిమఠం అభివృద్ధి కోసం తప్పకుండా ఉండాలని పట్టుబట్టారు ఆయన సహకారంతో ఎంతగానో ఉపయోగపడింది చివరకు మఠాధిపతి వెంకటాద్రి స్వామిని నియమించాలని ఆదేశాలు ఇవ్వడంతో మఠాధిపతి సమస్య తీరిందన్నారు. బ్రహ్మంగారి భక్తులు మనోభాలు కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరి సహకారంతో ముందుకు వెళ్తున్నామన్నారు. వెంకటాద్రి స్వామి జీవిత విషయాలు పూర్వపు మఠాధిపతి వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామి చంద్రావతమ్మ దంపతులకు 8 సంతానంలో వెంకటాద్రి స్వామి జేష్ఠ కుమారుడు భార్య, కుమారుడు ,కుమార్తె ఉన్నారు.

## దేవదాయ భూములు దురాక్రమణ చేస్తే కేసులు తప్పవు



**రామసముద్రం జనవరి 13 ప్రభాతవార్త**

దేవదాయ భూములు దురాక్రమణ చేస్తే కేసులు తప్పవని జిల్లా దేవదాయ శాఖ అధికారి విశ్వనాథ్ తెలిపారు. మండలంలోని కురిజల గ్రామంలో దేవదాయ శాఖకు చెందిన సర్వే నంబర్ 52/14 లో ఉన్న 1.6 ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన ఓ రైతు దురాక్రమణ చేసి సాగు చేసుకుంటున్నారు . ఆ భూమిని తమ స్వాధీనం చేయాలని దేవదాయ శాఖ అధికారులు గత కొన్ని నెలలుగా కోరుతున్న ఆ రైతు భూమిని స్వాధీనం చేయకపోవడంతో దేవదాయ శాఖ అధికారులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల మేరకు మంగళవారం దేవదాయ శాఖ అధికారులు భూమినీ స్వాధీనం చేసుకుని ఈ భూమిని వార్షిక లీజు కింది ఇదే గ్రామానికి చెందిన ఓ రైతుకు అప్పగించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ మండలంలో మరికొన్ని దేవదాయ భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఫిర్యాదులు ఉన్నాయని త్వరలోనే వాటిని పరిశీలించి చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు రమణ, శశికుమార్, బాల అంకన్న, రాజశేఖర్, ఎస్సై ఉమా మహేశ్వర్ రెడ్డి, నిమ్మనపల్లె ఏ ఎస్సై జలాని, పోలీసు సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది ,గ్రామస్తులు నాగరాజ, మునివెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే విద్యుత్ సేవలు

**పీలేరు జనవరి 13 ప్రభాతవార్త:**

ప్రజల వద్దకే నాణ్యమైన విద్యుత్ సేవలందించడానికి కృషి చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పీలేరు మండలం కావలిపల్లి పంచాయతీ, బోడినాయనదొడ్డి గ్రామంలో "కరెంటోళ్ల జన బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ద్వారా గ్రామాలను నేరుగా సందర్శించడం, విద్యుత్ మౌలిక సదుపాయాలను తనిఖీ చేయడం, వినియోగదారులకు విద్యుత్ సంబంధిత సమస్యలను త్వరగా పరిష్కరించడం ముఖ్య ఉద్దేశం అన అన్నారు. అధికారులను ప్రజలకు చేరువ చేయడం, ప్రాథమిక సమస్యలను పరిష్కరించడం, ప్రత్యక్ష నిశ్చితార్థం: విద్యుత్ అధికారులు స్థానిక విద్యుత్ సమస్యలను అర్థం చేసుకోవడానికి, పరిష్కరించడానికి గ్రామాలకు వెళతారన్నారని, వినియోగదారుల ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారాలను అందించడం దీని లక్ష్యమని చెప్పారు. ఈ విధానం ద్వారా గ్రామీణ జనాభాకు విద్యుత్ శాఖ సేవలను మరింత అందుబాటులోకి తెస్తుందని, ముఖ్యంగా, ఇది ప్రజలకు విద్యుత్ సేవలను అందించడం గురించి తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులతో పాటు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈఈ చంద్రశేఖర్ రెడ్డి

## శ్రీరామ శోభయాత్ర, రథసప్తమిలకు అన్ని ఏర్పాట్లు..

**కడప కార్పొరేషన్ జనవరి 13 ప్రభాతవార్త:**



శ్రీ రామ శోభాయాత్ర, రథ సప్తమి పండుగలకు కడప నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారు. ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులను కడప కార్పొరేషన్ మేయర్ పాకా సురేష్ బాబు ఆదేశించారు. మంగళవారం కడప నగర మేయర్ చాంబర్ నందు తిరుమల తొలి గడప దేవుని కడపలో జనవరి 18 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు జరగబోవు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు, రథసప్తమి ఏర్పాట్లపై కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ అధ్యక్షతన కడప నగర పాలక సంస్థ అధికారులు, ఆర్ అండ్ బి, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రథసప్తమికి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ సమస్యలు, లైటింగ్, శానిటేషన్ పలు అంశాలు అధికారులతో కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ పాకా సురేష్ మాట్లాడుతూ జనవరి 21,22 వ తేదీలలో శ్రీ రామ శోభా యాత్ర, రథ సప్తమి సందర్భంగా జనవరి 28 వరకు కడప నగరంలోని అన్ని సర్కిల్ లలో రూ.6.5 లక్షల కార్పొరేషన్ నిధులతో శ్రీవెంకటేశ్వర స్వామి మరియు శ్రీరాముని ప్రతిమలతో విద్యుద్దీపాలంకరణ చేస్తున్నట్లు వెల్లడించారు. శ్రీ కృష్ణ దేవరాయ సర్కిల్ (కృష్ణ సర్కిల్ ) నుండి దేవుని కడప కు వచ్చే వాహనాలను ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఆఫీస్ ప్రాంగణంలో, అక్షయ విద్యాసంస్థలు గ్రౌండ్‌లలో పార్కింగ్ కొరకు ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, ఎస్ ఈ చెన్నకేశవ రెడ్డి, ఈ ఈ అన్నారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ACP ముని రత్నంలను మేయర్ ఆదేశించారు. రథసప్తమి రోజున ట్రాఫిక్ సమస్య లేకోకుండా బారికెట్లు ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ అధికారులకు మేయర్ సూచించారు. మాసాపేట నుండి గౌస్ నగర్ వరకు బీటీ రోడ్ పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని ఆర్ అండ్ బి ఏ ఈ గిరీశ్వరరావును ఆదేశించారు. కృష్ణ సర్కిల్ నందు గల దేవునికడప ఆర్చి రాత్రి వేళలలో కనపడేటట్లు హైమస్ లైట్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జనవరి 18వ తేదీ నుండి 28 వ తేదీ వరకు దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం చుట్టూ మాడవీధులు మరియు దేవుని కడప మార్గాలలో శానిటేషన్ కార్మికులతో స్విపింగ్ చేయించి కాలువలు క్లీన్ గా ఉంచాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ రమేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, కార్పొరేటర్ చెన్నయ్య , బాలస్వామి రెడ్డి, జహీర్, రామకృష్ణ, సుబ్బారాయుడు, రెడ్డయ్య, పుల్లయ్య, గ్రామ పెద్దలు తిరుపాలు రెడ్డి , చంద్ర ఓబుల్ రెడ్డి, ముని రెడ్డి, నాగేశ్వర రెడ్డి, వెంకటేష్, బాబు, సుబ్బారెడ్డి ,సహదేవ రెడ్డి గార్లు తదితర నాయకులు, డి ఈ బాల మల్లేశ్వర్, కృష్ణ కుమార్, ఏ ఈ ప్రశాంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

## సాయి చైతన్య హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జ రిగిన ప్రతిభా పాటవ పరీక్షలలో సీనియర్స్ విభాగంలో సాయి చైతన్య హైస్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు భవిష్య రెడ్డి ద్వితీయ బహుమతి, వి.వి.ఎన్ తనుష్, భవిత, మోక్షజ్ఞ ముగ్గురు కన్సోలేషన్ ప్రైజులు సాధించినారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి పంగా సౌజన్య లక్ష్మి ్మ తెలియజేశారు. విజేతలకు సాయి చైతన్య హైస్కూల్ తరపున అభినందనలు తెలుపుతున్నాము.

## పులివెందుల కృష్ణమందిరంలో సంక్రాంతి సంబరాలు

### ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన మారెడ్డి లతా రెడ్డి, బీటెక్ రవి



ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**పులివెందుల, జనవరి 13, ప్రభాతవార్త :**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పులివెందుల మున్సిపాలిటీలోని కృష్ణమందిరంలో ఆధ్యాత్మికత, ఉత్సాహం ఉట్టిపడేలా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పులివెందుల జడ్పీటీసీ శ్రీమతి మారెడ్డి లతా రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్సీ పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కృష్ణ మందిరంలో లోకకళ్యాణం కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చే సిన భక్తులకు, మహిళలకు నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ ప్రాంగణం భక్తి గీతాలతో, రంగురంగుల ముగ్గులతో పండుగ శోభను సంతరించుకుంది. ఆలయ ఆవరణలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో అనేకమంది ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీ అనంతరం విజేతలకు మారెడ్డి లతా రెడ్డి మరియు బీటెక్ రవి చేతుల మీదుగా బహుమతు లను అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడు తూ మన సంస్కృతీ సంప్రదా యాలకు నిలయమైన కృష్ణమందిరంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరం అన్నారు. భక్తితో పాటు మన కళలను గౌరవించు కోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు సుఖసంతోషాలను చేకూర్చాలని, ప్రతి ఒక్కరి జీవితం పాడిపంటలతో వర్ధిల్లాలని నాయకులు ఆకాంక్షించారు. కృష్ణమందిరంలో ప్రార్థనలు చేయడం, మన ఆడపడుచుల సృజనాత్మకతనుఅభినందించడం ఎంతో తృప్తినిచ్చింది. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు అని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయ కులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## 'డబుల్ చిన్'కు చెక్ పెట్టేద్దాం !

అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది. ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి. ఎందుకిలా?... డబుల్‌చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

- అధిక బరువు-ఆకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.
- వంశపారంపర్యంగా డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.
- వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులువడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట!

**ఇంటి చిట్కాలతో ఉపశమనం!..** బాగా నమలండి..!: డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖాకృతిని సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో..** రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలుపుకోవచ్చు.

**గ్రీన్ టీ.....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.



**విటమిన్ 'ఇ'....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా ...** రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండే కొవ్వుతో పాటు దావడ, గడ్డం కింద పేరుకున్న అనవసర కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్ల కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో...** 1. ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్‌నూ తగ్గించరకోవచ్చు. 2. మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుంది. 3. అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.



## పిసిఓఎస్ తగ్గాలంటే..




పొట్ట కండరాలు బలపడటానికీ, వెన్నెముక, పిసిఓఎస్ సమస్యలు తగ్గటానికీ, సిస్టులు, ఫైబ్రాయిడ్స్ కరగడానికీ ఉష్ట్రాసనం బాగా పనిచేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను వెనకకు మడిచి కూర్చోవాలి. తరవాత నెమ్మదిగా మోకాళ్ల మీద లేచి కుడిచేత్తో కుడికాలి మడమని, ఎడమేత్తో ఎడమ కాలిమడమని వెనక్కి వాలుతూ ఫొటోలో చూపిన విధంగా పట్టుకోవచ్చు. మొదటిసారి ప్రయత్నించేవారు పాదాన్ని అందుకోలేక పోతే పాదాన్ని వేళ్లమీద ఆనించి మడమని పట్టుకోవాలి. ఈ ఆసనాన్ని పదిసెకన్ల చొప్పున రోజుకి మూడుసార్లు చేయాలి. నెమ్మదిగా శ్వాస తీసుకుంటే యథాస్థితికి వచ్చి మోకాళ్లపై కూర్చోవాలి. ఈ ఆసనం చేశాక దీని అనుబంధ ఆసనం కూడా చేస్తే మరింత ఫలితం చేకూరుతుంది.

**శశాంకాసనం ...** ఉష్ట్రాసనం వేసిన తరవాత ఈ శశాంకాసనం చేస్తే శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. అందుకే దీన్ని శాంతినిచ్చే ఆసనం అని కూడా అంటారు. ఈ ఆసనం వేయడం వల్ల ఛాతీ, పొట్ట, వెన్నెముక




కండరాలకి నూతన శక్తి లభించి హాయిగా ఉంటుంది. మంచి నిద్రపడుతుంది. కోపం అదుపులో ఉంటుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోవాలి. నెమ్మదిగా రెండు చేతులనూ పైకి పెట్టి శ్వాస వదులుతూ మెల్లగా వంగి, చేతులను ముందుకు ఫొటోలో చూపిన విధంగా ఉంచాలి. ఈ క్రమంలో నుదుటిభాగం నేలను తాకేలా ఆనించాలి. మొదటిసారి ప్రయత్నించేవారు దిండుసాయంతో చేస్తే ఎటువంటి ఇబ్బంద ఉండదు.

## కళ్ల ఉపశమనం కోసం..



కళ్లు తగినంత కన్నీటిని ఉత్పత్తి చేయనప్పుడూ, లూబ్రికేషన్ అందనప్పుడూ డ్రై ఐ సింద్రోమ్‌కు దారితీస్తుంది. దీనివల్ల ఒక్కోసారి కళ్లలో మంట, దురద, ఎర్రబడటం, కాంతిని చూడలేకపోవడం జరుగు తుంది. వీటి నుంచి ఉపశమనం పొందడానికి ఈ కింది చిట్కాలను పాటిస్తే సరి.

**శుభ్రం చేయడం..** కాటన్ వస్త్రాన్ని గోరువెచ్చని నీళ్లలో ముంచి నీటిని పిండాలి. కళ్లపై ఐదు నిమిషాలు ఉంచి, వృత్తా కారంలో కనురెప్పలపై మృదువుగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కంటిలో ఉండే దుమ్మూధూళీ బయటకు వచ్చేస్తాయి. ఇలా రోజులో కనీసం మూడు సార్లు చేయాలి. కొబ్బరినూనె.. కళ్లు తేమను కోల్పోకుండా ఇది కాపాడుతుంది. అంతేకాదు ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పొడిబారడం వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. కొబ్బరి నూనెలో దూదిని ముంచి మూసి ఉనన కనురెప్పలపై 15 నిమిషాలు ఉంచాలి. ఇలా ఉపశమనపం కలిగేంత వరకూ రోజులో ఎన్నినసార్లైనా చేయవచ్చు.

**కలబంద గుజ్జు :** ఇందులో ఉండే ఆల్కలీన్ గుణాలు కళ్లను తేమపూరితం చేస్తాయి. దీనిలోని మాయిశ్చరైజింగ్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఎరుపు తద్వారా వచ్చే వాపును తగ్గిస్తాయి. ఇందుకుగానూ కలబంద గుజ్జు తీసుకుని కంటి చుట్టూ సున్నితంగా మర్దన చేయాలి. పది నిమిషాల తరవాత గోరువెచ్చని నీటిలో శుభ్రం చేస్తే సరి. రోజుకి రెండుసార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**రోజ్‌వాటర్ :** ఒత్తిడి వల్ల అలసి పోయిన కంటికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. విటమిన్-ఎ లోపం వల్ల కళ్లు పొడిబారుతుంటాయి. రోజ్‌వాటర్ లో విటమిన్-ఎ పుష్కలంగా ఉంటుంది. గులాబీ నీళ్లలో దూది ఉండల్ని నాననివ్వాలి.







**CHANGE OF NAME**

★ **I, Pothireddy Vamsi Krishna Reddy,** S/o Nanda Kishore, residing at H.No. 13/197, Society Colony, Upstairs of DCC Bank, VTC: Kamala puram, District: Cuddapah, Andhra Pradesh 516289, do hereby declare that the name of my minor daughter has been changed. Her former name was Pothireddy Ishitha Reddy, aged 6 years 9 months, and she shall hereafter be known as **Pothireddy Dhanvi Reddy** for all purposes.

## మన కోడి పథకంతో మహిళలకు స్వయం ఉపాధి

తంబళ్లపల్లె జనవరి 13 ప్రభాతవార్త ః



మండలంలోని మహిళా సంఘ సభ్యులు మన కోడి పథకం ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా బలపడాలని ఏపీఎం గంగాధర్ సూచించారు. మంగళవారం కార్యాలయంలో మన కోడి పథకంలో 100 యూనిట్లు పెరటి కోళ్లను యూనిట్ 11 కోళ్లు రూ 3100 చొప్పున లబ్ధిదారులకు ఏపిఎం తోపాటు ఎంపీడీవో పట్నాయక్, ఏవో థామస్ రాజా, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం విరివిగా బ్యాంకు లింకేజీ రుణాలు, శ్రీనిధి, పొదుపు రుణాలు, పంపిణీతో పాటు పెరటి కోళ్ల పెంపకం ద్వారా తమ కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సిసిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, గోపి దీన్ని మాజీ సర్పంచ్ సుధాకర్, జనసేన నాయకుడు ఎద్దుల నరసింహులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంగాధర్,సంఘ మిత్ర లు,వివో సభ్యులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండ అన్నదానానికి నాణ్యమైన బియ్యం

తంబళ్లపల్లె జనవరి 13 ప్రభాతవార్త ః



మల్లయ్యకొండలో ప్రతి రోజు భక్తులకు అన్నదానానికి నాణ్యమైన బియ్యం కొనడానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం భక్తులు దానం చేసిన 3517 కిలోల పాత బియ్యాన్ని రూ 70,340 వేలకు విక్రయించి అదే సొమ్ముతో నాణ్యమైన బియ్యం కొని భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందని ఈవో తెలిపారు. ఈ బియ్యం విక్రయతంతులో ఆలయ రికార్డు అసిస్టెంట్ కొండ కిట్ట,మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, జనసేన మండల. నాయకుడు ఎద్దుల నరసింహులు,నరేంద్ర నాయుడు, పరసతోపు పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసులు, ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## జనవరి 26కు చెత్తాచెదారం బలాదూర్

తంబళ్లపల్లె జనవరి 13 ప్రభాతవార్త ః

మండలంలో ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛ్ ఆంధ్ర లో భాగంగా జనవరి 26 తేదీకి ఎక్కడ చెత్తాచెదారం కనబడరాదని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నూతన తడి పొడి చెత్త స్వచ్ఛంద బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించారు. పంచాయతీలలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పారిశుధ్యానికి పెద్దపీట వేసి గ్రీన్ అంబాసిడర్ల ద్వారా తడి పొడి చెత్త డంపింగ్ యార్డ్ తరలించి ఎరువు తయారీ చేయించాలన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, మాజీ సర్పంచ్ సుధాకర్, టిడిపి నాయకులు సోమశేఖర్, నరేంద్రనాయుడు, వెంకటరమణ పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడమే ధ్యేయం

ముద్దనూరు, జనవరి13, ప్రభాతవార్త:



వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో రైతులను నడిపించడమే ప్రభుత్వ లక్ష్యం అని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొలవలి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి నూతన పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సాగు చేసిన మినుము తదితర పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు యస్.లక్ష్మీ సింధూర, వెటర్నరీ సహాయకురాలు ధరణి, సచివాలయ సిబ్బంది సురేఖ నాగేంద్ర, నాగభూషణ్‌రెడ్డి, వరుణ్‌కుమార్‌రెడ్డి రైతులు ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి ఇంటింటికి ఉపాధిపై ప్రచారం

### సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మదనపల్లె, జనవరి 13 ప్రభాతవార్త :



మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి బిరామ్‌జి పథకాన్ని తీసుకురావడానికి నిరసనగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటింటికి ఉపాధి పేరుతో ప్రచారం నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 18నుంచి 21వరకు ఇంటింటికి ఉపాధి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 14న బోగిమంటల్లో బిరామ్‌జి చట్టం కాఫీలను దగ్ధం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. పనిదినాల పెంపు పేరుతో పేదలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. కూలీలకు 200రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. రూ.304 కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే జాతీయస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, చేతివృత్తిదారులు సిపిఎం చేస్తున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## సిటిఎం గంగమ్మగుడి లెక్కల విచారణకు సిద్ధం

### ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు వెల్లడి

మదనపల్లె, జనవరి 13 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

సిటిఎం నలవీర గంగమ్మ ఆలయ లెక్కల విచారణకు తాము సిద్ధమంటూ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సర్పంచ్ ఆనందపార్థసారది, పారపట్ల సురేంద్రరెడ్డి, వెలుగు చంద్ర, పొగాకు ప్రతాప్, ఓసూరి కిరణ్‌కుమార్‌లు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 2014నుండి తాము ఓ కమిటీగా ఏర్పడి గంగమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. బండల మిద్దెలో ఉన్న ఆలయాన్ని రూ.2కోట్ల దాతల విరాళాలతో అభివృద్ధి చేశామన్నారు. కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం ఆలయ కమిటీని, గంగమ్మ ప్రతిష్టను దిగజార్చుతూ ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. అమ్మవారి బంగారు, వెండి ఆభరణాలు, బ్యాంకు ఖాతాలు పక్కాగా ఉన్నాయని తాము ఎవరి ముందు అయినా వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీలకు అతీతంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పడి అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేసి ఏటా గంగజాతరను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. నాలుగు గ్రామల ప్రజలకు హక్కుగా ఉన్న గంగమ్మ ఆలయ అభివృద్ధి, లెక్కలు, ఖర్చులు చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు వినోద్ కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఉప్పు మహేంద్ర, నీలు, మురళి, సుబ్బయ్య, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా స్టాక్ ఫుల్

నిమ్మనపల్లి జనవరి 13 ప్రభాతవార్త



నిమ్మనపల్లి మండలంలో యూరియా రైతులకు సరిపడే అంత ఉందని ఎవరు దిగులు చెందాల్సి న అవసరం లేదని వ్యవసాయ అధికారులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమ్మనపల్లి మండలానికి 440 బస్తాల యూరియా సరఫరా అయ్యాయని, ఈ యూరియాను అగ్రహారం, నిమ్మనపల్లి గ్రామాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలో యూరియా కొరత ఏమి లేదనీ ఇంకా మరిన్ని 450 బస్తాల యూరియా కూడా రానున్నట్లు తెలిపారు.

## మదనపల్లెలో వైకాపాను బలోపేతం చేయండి

### నియోజకవర్గ ఇన్‌చార్జ్‌తో మాజీ మంత్రి

మదనపల్లె, జనవరి 13 ప్రభాతవార్త :



మాజీ మంత్రితో నిస్సార్‌అహ్మద్

మదనపల్లె నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలంటూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌కు సూచించారు. మంగళవారం సదుంలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నిస్సార్‌అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి మాజీ మంత్రి ఆయనకు పలు సూచనలు చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థులు గెలుపొందేందుకు కృషి చేయాలని సూచించనట్లు తెలిపారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలన్నారు. నిస్సార్‌అహ్మద్ వెంట మదనపల్లె నియోజకవర్గానికి చెందిన మండల నాయకులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాలపై అవగాహన కలిగి ఉండాలి

ఎడ్యుకేషన్ జనవరి 13 ప్రభాతవార్త :



నేటి యువత సమాజం పట్ల అవగాహనతో రాజకీ యాలలోకి రావాలని పశ్చిమ రాయలసీమ ఎంఎల్‌సి ఎంవి రామచంద్రరెడ్డి పిలుపునిచ్చారు. కడప నగరంలోని ఎంఎల్‌సి కార్యాలయంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వేయించిన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి చురుకుగా రావాల్సి న అవసరం ఎంతో ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అవకతవకలను ఎదుర్కోవాలంటే యువత రాజకీయాల పట్ల ఆసక్తి పెంచుకొని ప్రజాసేవలో ముందుకు రావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయాలు శక్తివంతమైన సాధనమని, చదువు, అవగాహన, సామాజిక బాధ్యత కలిగిన యువత రాజకీయాల్లోకి వస్తే పాలనలో నాణ్యత పెరుగుతుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా వున్న పోస్టులు భర్తీ చేయాలనీ కోరారు. అలాగే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌యు జిల్లా కార్యదర్శి గోపి,నాయకులు హరి,సురేంద్ర, అనిల్, వెంకట రమణ, సుధీర్, ప్రణయ్ నరసింహ పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు పెరటి కోళ్లు పంపిణీ

రాజంపేట,జనవరి 13 ప్రభాతవార్త :



కోళ్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు మంగళవారం పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్కు 7 పెట్ట కోళ్లు, 4 పుంజులు నాటు కోళ్లు 3,100 రూపాయల కే అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భాగ్యవతి, వెలుగు ఏపీఎం నాగార్జున నాయుడు, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, టిడిపి రాజంపేట రూరల్ మండల అధ్యక్షుడు మేడికొండ రవి, సింగల్ విండో ప్రెసిడెంట్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంగల్ రాయుడు, గొంటె ముక్కల పెంచలరావు, నీటి చెరువు అధ్యక్షుడు నాగేశ్వర్ నాగినేని,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్యనాయుడు సుబ్రహ్మణ్యం నాయుడు, దగ్గుపాటి వెంకటేశ్వర్లు, సుధీర్, సిద్దిక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు 60 యూనిట్లు నాటు కోళ్ళని సంబంధిత అధికారులు పంపిణీ చేశారు.

## షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన బంకు

బద్వేల్ అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త :



22వ వార్డు గాంధీనగర్‌లో మంగళవారం బైసాని సుభద్రమ్మ మహిళ బంకులో మంటలు చెలరేగాయి. బంకులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఆఫీసర్ చంద్రుడు, సీనియర్ ఎల్ఎఫ్‌బి సుధాకర్ సిబ్బందితో కలిసి దాదాపు 30 నిమిషాల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో బంకులో ఉన్న నిత్యావసర సరుకులు, అందులో ఉన్న నగదు నష్టం వాటిల్లినట్లు షాపు నిర్వాహకులు తెలియజేశారు. ఈ ఘటన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన జరిగినట్లు ఫైర్ ఆఫీసర్ చంద్రుడు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ లింగప్ప అగ్నికి ఆహుతి అయిన బంకును పరిశీలించారు.

**తమ కుటుంబాన్ని ఆదుకోవాలి :** గత కొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్న సుభద్రకు చెందిన బంకులో ఒకసారిగా సామాగ్రి పూర్తిస్థాయిలో మంటలు కాలిపోవడం బాధాకరం తమకు ప్రభుత్వం కానీ అధికారులు కానీ చరవు తీసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలనీ కోరారు.

## సేవలో దైవత్వం చాటిన మేఐహెల్ప్యూ

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు అన్నవరం నందు టీ.వెంకట సుబ్బమ్మ అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మేఐహెల్ప్యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ను సంప్రదించగా వారు స్పందించి ఈరోజు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,అహమ్మద్ హుస్సేన్,అశోక్ కుమార్,కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు ప్రసన్న కుమార్,కిరణ్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి పరికరాల వితరణ

ప్రొద్దుటూరు, జనవరి 13, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాసుపత్రికి ఐడీబీఐ బ్యాంకు వారు మూడు లక్షల విలువ చేసే పరికరాలు అందించడం ఆనందకరమని జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలి శ్రీనివాసుల రెడ్డి అన్నారు. మంగళవారం ఐడీబీఐ బ్యాంకు కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ క్రింద దాదాపు 3 లక్షల విలువ చేసే ఫ్రిడ్జ్, ఛైర్లు, స్కానింగ్ మిషన్, తదితర పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చే పేద, మధ్య తరగతి ప్రజలకు ఈ పరికరాల ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే అవకాశం వుందన్నారు. భవిష్యత్తులో స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నేతృత్వంలో కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామన్నారు. మన ప్రాంత ఆసుపత్రి అభివృద్ధికి మరింత సేవ చేసేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంకు రీజినల్ హెడ్ సాయి కృష్ణ ఏజీఎం బ్రాంచ్ హెడ్ ఆర్ గణేష్ రాజ్, ఆసుపత్రి వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## యువసేన ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

ప్రొద్దుటూరు జనవరి 13 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో నంద్యాల కొండారెడ్డి యువసేన ఆధ్వర్యంలో యోగి వేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ నేతృత్వంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా మంగళవారం క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్, పుట్ బాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయపద్దమైన ఆటల పోటీలు నంద్యాల కొండారెడ్డి యువసేన నిర్వహించడం అభినందనీయమన్నారు. తిరిగి సాయంత్రం క్రికెట్ పోటీ ముగిసిన అనంతరం ప్రొద్దుటూరు నుండి స్టేట్ లెవెల్ క్రికెట్ రంజీట్రోఫీకి ఎంపికైన శిరీష్ ను 22వ వార్డు కౌన్సిలర్ వైయస్ మహమూద్ గౌస్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు యూత్ క్లబ్ యూనియన్ అధ్యక్షులు మార్తల సుధాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి వై.ఎస్ జబీబుల్లా, శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, యువనాయకుడు బచ్చల ప్రతాప్, కౌన్సిలర్ జిలాన్, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్, పొలిమేర నవీన్ కుమార్ రెడ్డి, చెన్న కృష్ణా రెడ్డి, నాగేంద్ర, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాయనవారిపల్లి రోడ్డుకు మహర్దశ

కురబలకోట జనవరి 13 ప్రభాతవార్త.



మండలం కనసానివారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నాయనవారిపల్లి రోడ్డు అభివృద్ధికి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ రోడ్డు గుంతలమయంగా ఉండడంతో రాకపోకులకు ప్రజలు ఇబ్బందులు పడేవారు. వర్షం వస్తే నడవడానికి జంకాల్సి వస్తోంది. ఈ రోడ్డు దుస్థితిపై పలుమార్లు పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి దీంతో స్పందించిన అధికార యంత్రాంగం...కడప మెయిన్ రోడ్ నుంచి నాయిని వారి పల్లి వరకు సుమారు 350 మీటర్లు మేరకు గ్రావెల్ రోడ్డు, సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్ఆర్ఇజిసి, కింద సుమారు 26 లక్షల రూపాయలు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని మండల పి .ఆర్ .జె. ఈ . విదిత తెలిపారు. మండలంలో ఈ పథకం కింద శ్రీరాములవారిపల్లి రోడ్డుకు 50 లక్షలు ,ఎర్రబెల్లి పంచాయతీలోని రేగడకు 70 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్కే కృష్ణారెడ్డి, పి ఆర్ జె ఈ విదిత, ఉపాధి హామీ పి.ఓ. సుబ్రమణ్యం, గ్రామ సెక్రెటరీ నరేంద్ర. ,కూటమి నాయకులు రాఘవరెడ్డి,వెంకటరమణారెడ్డి రాజారెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఎట్టకేలకు ఈ రోడ్డు అభివృద్ధికి భూమి పూజ చేయడంతో గ్రామ ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం పరిచారు.

## అనధికార లేఔట్లపై కొరడా....

పుంగనూరు,జనవరి 13 ప్రభాతవార్త



పట్టణంలో అక్రమంగా, పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అనధికార లేఔట్ల వ్యవహారాలపై అధికారులు కరుణా చల్పిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం మున్సిపల్ సిబ్బందితో పట్టణంలోని పలు ప్రాంతాల్లో లేఅవుట్ల తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్లు, అక్రమ నిర్మాణాలను అప్పటికప్పుడే తొలగించడానికి చర్యలు తీసుకున్నారు. లేఅవుట్లు ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి జగదీష్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వంచే అమలులో ఉన్న ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్రమ లేఅవుట్లకు ఈనెల జనవరి 23వ తేదీ చివరి గడువని తెలిపారు. మంగళవారం పట్టణంలో మూడు అనధికార లేఔట్ల రాళ్లను తొలగించారు. శుభారాం కాలేజీ వద్ద ఒకటి, యుఎన్ఆర్ సర్కిల్ వద్ద రెండు, గోకుల్ సర్కిల్ వద్ద ఉన్న ఒక లేఅవుట్‌ను తొలగించి హెచ్చరికలు జారీ చేశారు. గడువు ముగిసిన తరువాత కూడా అక్రమ లేఅవుట్లపై లావాదేవీలు జరిపితే, సంబంధిత వివరాలను సబ్ రిజిస్ట్రార్‌కు పంపించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హెల్మెట్ ధరించాలని అవగాహన బైక్ ర్యాలీ

పుంగనూరు రూరల్ జనవరి 13 ప్రభాతవార్త



పట్టణంలోని రోడ్డు భద్రత మాసఉత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్ సేఫ్టీపై హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్నా క్యాంటీన్ నుంచి ముడేప్ప సర్కిల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ అధికారి ఎంవీఐ సుప్రియ మాట్లాడుతూ, ఇటీవలి రోజుల్లో ద్విచక్ర వాహనాల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బైక్‌పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల్లో తలకు గాయాలు తగలకుండా ప్రాణ రక్షణ సాధ్యమవుతుందరున్నారు. పట్టణ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, వేగ నియంత్రణ పాటించాలని కోరారు.

## అయ్యప్ప ఆలయంలో కోయిల్ తిరుమంజనం

పుంగనూరు రూరల్ జనవరి 13 ప్రభాతవార్త



అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ తిరుమంజనం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మకర జ్యోతి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని శుద్ధి చేసి ప్రత్యేక పూజలకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా హరి గురుస్వామి మాట్లాడుతూ బుధవారం ఉదయం అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కేరళ సంప్రదాయానికి అనుగుణంగా పడిమెట్ల పూజతో పాటు భక్తులకు జ్యోతి దర్శనం కల్పించనున్నట్లు వారు తెలిపారు. మకర సంక్రాంతి సందర్భంగా పట్టణ ప్రజలు భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ

సిద్ధవటం, జనవరి, 13 ప్రభాతవార్త



రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబుకే, సాధ్యమని రాజంపేట నియోజకవర్గ రైతు విభాగ కార్యదర్శి మల్లు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు మండలంలోని మాచుపల్లి గ్రామంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ రహదారి పనులు చేపట్టాలని, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమ్మర్తి జగన్మోహన్ రాజు ఆధ్వ ర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సబితమ్మ, దృష్టికి పలుసార్లు లిఖితపూర్వకంగా తీసుకెళ్లామని స్పందించిన మంత్రి గత, 4 సం, నరకయాతన పడుతున్న ప్రయాణికులకు, గ్రామస్తులకు విముక్తి కలిగేలా రహదారి పనులు చేపట్టేందుకు కడప బాలాజీ కన్‌స్ట్రక్షన్, రోడ్డు నిర్మాణ పనులకు ఒప్పందాలు చేసుకుని రహదారి పనులు చేపడుతున్నారని రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం, రహదారి అభివృద్ధి పనులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కె సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమృత పథకం పూర్తయినా మురికినీరు త్రాగాల్సిందేనా

ప్రొద్దుటూరు, జనవరి 13, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో 150 కోట్ల అమృత పథకం పూర్తిచేసిన ఇప్పటికీ ఇస్లాంపురంలో మురికినీరు తప్పడం లేదని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష మండిపడ్డారు. పేరుకే 'అమృత' పథకం కానీ, ఇళ్లకు వస్తోంది మాత్రం మురుగు కలిసిన నీరేనని విమర్శలు వెల్లువైన నేపథ్యంలో మంగళ వారం ఆయన ప్రొద్దుటూరు పట్టణంలోని ఇస్లాంపురం ప్రాంతంలో ఇర్ఫాన్ భాష వీధి పర్యటన నిర్వహించారు. 12వ, 13వ వార్డుల ప్రజలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ.. ఇస్లాంపురం ప్రాంతంలో ఉన్న పైప్ లైన్ దాదాపు 70 ఏళ్ల కాలం ఐనది అని కానీ దాని 30 ఏళ్ల కాలపరిమితి పూర్తి చేసుకుని పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. పైప్‌లైన్ ముక్కలు ముక్కలుగా పాడైపోయి, బాత్రూంల నుంచి వచ్చే మురికి నీరు తాగునీటి లైన్లో కలుస్తోందని తెలిపారు. ఇస్లాంపురం ప్రాంతంలోని తుప్పుపట్టిన ప్రధాన పైప్ లైన్‌ను పూర్తిగా తొలగించి, నూతన తాగునీటి పైప్‌లైన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. లేదంటే ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.

## ఒకరిపై పిడి యాక్ట్ నమోదు, సెంట్రల్ జైలుకు తరలింపు

చాపాడు, జనవరి13,ప్రభాతవార్త :

మండలంలోని పల్లవోలు గ్రామానికి చెందిన దుంపల వినోద్ కుమార్ అలియాస్ రంగారావు,మిడత(33) ముద్దాయిని జిల్లా పోలీసు ఉన్నతాధికారి ప్రతిపాదనలపై, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పీడీయాక్ట్ నమోదు చేసి సోమవారం కడప సెంట్రల్ జైలు నందు హాజరు పరిచినట్లుఎస్ఐ చిన్న పెద్దయ్య తెలిపారు.ఈ సందర్భంగా 2012నుండి రాబరీ కేసు 1, దొంగతనం కేసులు 4, దోపిడీ కేసులు8, వ్యక్తులపై దాడి చేసిన కేసు1, మద్యం అక్రమ అమ్మకము కేసు1, గ్యాంబ్లింగ్ కేసులు 5, వీటితోపాటుచాపాడు, చెన్నూరు, కమలాపురం, ముద్దనూరు, వల్లూరు, ప్రాంతాలలో 7 కేసుల ఆధారంగా మొత్తం33 కేసులలో ముద్దాయి ఉన్న ఇతనిపై పీడీ యాక్ట్ నమోదు చేసిసెంట్రలజైలుకు తరలించినట్లు తెలిపారు.

## డి.ఏ అరియర్స్ విడుదలపై హర్షం

పీలేరు జనవరి 13 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు ఇవ్వవలసిన డి.ఏ మరియు డి.ఆర్ బకాయిలు 1100 కోట్ల రూపాయలను మరియు పోలీసు శాఖకు ఇవ్వవలసిన ఈ.ఎల్.ఎస్ 110 కోట్ల రూపాయలు ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్)జిల్లా సహాధ్యక్షులు పచ్చార్ల సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల పక్ష పాతి చంద్రబాబు నాయుడు గారు అని అన్నారు.గత ప్రభుత్వం లో ఎన్నో ఉద్యమాలు చేసినా ఉద్యోగుల ను పట్టించుకోలేదని అన్నారు. అదేవిధంగా వచ్చే ఉగాది లోపు పీఆర్సి కమిటీని నియమించాలని, కమిటీ నివేదిక ఇచ్చే లోపు 30!! మధ్యంతర భృతి ని ప్రకటించాలని కోరారు. డి ఏ బకాయిలు విడుదల చేసినందుకుగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## గంజాయి విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

వేంపల్లె: జనవరి 13 (ప్రభాత వార్త)



వేంపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి విక్రయాలు జరిపినా లేదా గంజాయి వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని వేంపల్లి సీఐ నరసింహులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆధ్వర్యంలో సీఐ నరసింహులు స్టేషన్ సిబ్బంది గంజాయి విక్రయాలు జరుపుతున్న, గంజాయి సేవిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వేంపల్లి పట్టణంలో నడిపిస్తూ ఊరేగించారు. మరోసారి గంజాయి విక్రయాలకు పాల్పడినా, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చూస్తూ ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. రాయచోటి నుండి వేంపల్లి పట్టణానికి గంజాయి తీసుకుని వచ్చి విక్రయిస్తున్న బాబా ఫక్రుద్దీన్, షేక్ ఆదిల్, ఖానాల గణేష్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి 1.05 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మరోసారి గంజాయి విక్రియాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ వారిని వేంపల్లి పట్టణంలో నడిపిస్తూ ఊరేగించారు. గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాల విక్రయ లేదా వినియోగ సమాచారాన్ని ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియచేయాలని పోలీసులు సూచించారు.

## అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి..

వేంపల్లి: జనవరి 13 (ప్రభాత వార్త)



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా ప్రకటించాలని, రాష్ట్ర ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పదోన్నతులు, విద్యాసంస్థల్లో ప్రవేశాలు వంటి విషయాలలో స్థానిక, స్థానికేతర కోసం రాష్ట్రాన్ని ఆరు జోన్లుగా విభజించడం జరిగిందన్నారు ఇందులో స్థానికతకు 95!! స్థానికేతరకు ఐదు శాతం అన్నారు. జోన్ 1 కింద శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం విశాఖ, అనకాపల్లి జిల్లాలు, జోన్ 2 కింద అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి,కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాలు, జోన్ 3 కింద పశ్చిమగోదావరి ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు ఉన్నాయన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు జూన్ 4 కింద, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలు జూన్ 5 కింద, కర్నూలు,నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాలు జూన్ 6 కింద ఉన్నాయి. రాజధాని అమరావతి జోన్ 4 పరిధిలోకి వస్తుంది. రాష్ట్ర రాజధానిలో విద్యా వకాశాలు, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రాజధాని ప్రాంతం రాష్ట్రమంతటికీ సంబంధించింది. కాబట్టి రాష్ట్ర ప్రజలందరికీ సమాన అవకాశాలు వచ్చే విధంగా రాజధాని ఉండే ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించడం సమంజసం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదు నగరంలోని రాష్ట్ర సచివాలయాన్ని,అసెంబ్లీని,హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్స్ ను ఫ్రీ జోన్గా ప్రకటించడం జరిగింది . అదే మాదిరి విభజిత ఆంధ్రప్రదేశ్లో రాజధాని అమరావతిలోని రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ,హెడ్ అఫ్ ద డిపార్ట్ మెంట్స్ ను ఫ్రీ జోనుగా ప్రకటించాలని తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## రైతులతో అభిప్రాయ సేకరణ

యర్రగుంట్ల జనవరి 13 (ప్రభాత వార్త)



ప్రొద్దుటూరు రోడ్డులో గల టిట్కో గృహాలు, ఎన్టీఆర్ నగర్‌కు అవసరమైన 30 అడుగుల వెడల్పు గల రోడ్డు 5 అడుగుల వెడల్పుతో కూడిన కాలువలను ప్రొద్దుటూరు రోడ్డు వరకు నిర్మించడానికి అవసరమైన భూ సర్వే నం.89, 90, 91, 93, 94 రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం ఎర్రగుంట్ల మున్సిపాల్ కార్యాలయం నందు మున్సిపల్ ఛైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, కమిషనర్ శేషఫణి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణం కొరకు అవసరమైన భూమిని ఇవ్వాలని రైతులను కోరారు సాధ్యాసాధ్యాలను పరిశీలించి నాలుగు రోజుల్లో తమ అభిప్రాయాలను తెలియజేస్తామని సంబంధిత రైతులు అధికారులకు తెలిపారు.

## శ్రీ జ్ఞానాంబికాలో సంక్రాంతి వేడుకలు



**మదనపల్లెక్రైమ్, జనవరి 13 ప్రభాతవార్త.**

విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రజలు భోగి భాగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాక కొండ గురు ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో ముందస్తు మకర సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిదాసు వేషధారణలో విద్యార్థులు, గొబ్బెమ్మల చుట్టూ పాట పాడుతూ విద్యార్థినులు, భోగి మంటలు చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. పొంగళ్ళు వండి ప్రతి ఒక్కరికి ప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, పిడి శరత్ నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో స్పెలిస్ట్ డాక్టర్ల సేవలు ప్రారంభం



**సుండుపల్లి, జనవరి 13,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమోళి స్పెషలిస్ట్ డాక్టర్ల (డెప్యూటేషన్) సేవలను ప్రారంభించడం జరిగిందని తెలియజేసారు. మండల ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని మన మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, పట్టు వదలకుండా జిల్లా అధికారుల చుట్టూ తిరిగి, ఎట్టకేలకు నిపుణులైన వైద్యులను మండలానికి డెప్యూటేషన్‌పై వచ్చేలా చేయడంలో మనం విజయం సాధించామని తెలియజేసారు. ఇకపై ప్రతి సోమవారం మన ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండే వైద్యులు: డాక్టర్ సంయుక్త స్త్రీలు మరియు ప్రసూతి డాక్టర్ అబ్దుల్ ఘనీ ఎముకలు మరియు కీళ్ల వ్యాధుల నిపుణులు అందుబాటులో ఉంటారని ఆయన తెలియజేసారు. ఆసుపత్రికి వచ్చిన గర్భవతులకు చంద్రమోళి మరియు ఇతర నాయకులు పండ్లను పంపణి చేసారు. ఈ కార్యక్రమంలో శివరామ్‌నాయుడు (మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ), మోహన్ బాబు నాయుడు (క్లస్టర్ ఇన్‌చార్జ్), ఎల్.వి. రమణ (క్లస్టర్ ఇన్‌చార్జ్), రామ జగదీష్ (బిజెపి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్), మంగిరి సురేష్ (జిల్లా బిసి అధ్యక్షులు), మాలేపాటి సురేష్‌నాయుడు (డిసిసి బ్యాంక్ డైరెక్టర్), ఆసుపత్రి వైద్యులు, నర్సులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్ అధ్యక్షుడును కలిసిన జనసేన కో కన్వీనర్



**సుండుపల్లి, జనవరి 13,ప్రభాతవార్త :**

సోమవారం రాయచోటి టీడీపీ పార్టీ కార్యాలయం లో రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబును కలిసిన సుండుపల్లి మండల నివాసి కువైట్ (గల్ఫ్ )జనసేన కో కన్వీనర్ జగిలి ఓబులేసు, కో ఆర్డినేటర్ రెడ్డిచర్ల ఆంజనేయులు, జగిలి శివ, జగిలి బండయ్య, సునీల్ మరియు కార్యవర్గం సభ్యులు అందరూ కలసి సుగవాసి ప్రసాద్ బాబుకు అభినందనలు తెలియచేయడం జరిగిందని వారు తెలియజేసారు.

## సిఎం సహాయనిధి పేదలకు ఓవరం : ఎమ్మెల్యే



**మదనపల్లె, జనవరి 13 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని 17మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి కింద రూ.15లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఇన్‌చార్జ్ నాయకుడు లేకపోవడంత మదనపల్లె ఎమ్మెల్యేకు ఆ నియోజకవర్గ ప్రజలు సిఎం సహాయనిధి కోసం బిల్లులు సమర్పించారు. ఆ బిల్లులను ఎమ్మెల్యే పరిశీలించి లెటర్ ద్వారా సిఫారసు చేశారు. మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి సిఎం సహాయనిధి కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లిని కలిసిన చినబాబు

**మదనపల్లె, జనవరి 13 ప్రభాతవార్త :**



మంత్రిని కలిసిన దృశ్యం

మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డిని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధిపై పలు విషయాలు మంత్రితో చర్చించారు. జిల్లా కేంద్రంగా మదనపల్లె ఏర్పాటు కావడంతో జిల్లా అభివృద్ధికి మంత్రి చొరవ చూపాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దొరస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప మకర జ్యోతి దర్శనం

**సదుం జనవరి 13 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఎర్రతివారిపల్లెలో బురుజు కొండపై వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో బుధవారం అయ్యప్ప మకరజ్యోతి దర్శనం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు జెడ్పి మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయం వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా అన్నదానం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. మకర జ్యోతి సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వామి వారికి నగలను అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రదేశాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నారు.

# సమిష్టి కృషితో పోరాడితే సాధించలేనిది ఏదీ లేదు: అల్లా బకష్

**రాయచోటి జనవరి 13 ప్రభాతవార్త**

సమిష్టి కృషితో పోరాడితే సాధించలేనిది ఏదీ లేదని పిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ అన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు రాయచోటి నియోజకవర్గానికి అన్యాయం జరుగుతునే ఉందన్నారు. రాయచోటి ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని కాంగ్రెస్, ముస్లిం మరియు ప్రజా సంఘాలు రాయచోటి పట్టణంలో దీక్షలు చేపట్టి నేటికీ 7 వ రోజు. ఈ దీక్షలకు మద్దతు తెలిపేందుకు వచ్చిన ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షులు అస్సలాం సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాయచోటికి మంజూరైన రైల్వే లైన్, సైనిక్ స్కూల్ మెడికల్ కాలేజ్ ఇప్పుడు జిల్లా కేంద్రం ఇలా వచ్చింది అలా వెళ్ళిపోయిందన్నారు. ఇలా ఒక్కొక్కటి వరుసగా ఒక్కొక్క నాయకుడు దోచుకుని వెళ్ళిపోతున్నాడు. రాయచోటికి మంజూరైన సంస్థలను ఆపే శక్తి ప్రభుత్వానికి ఉంది. లేదా ప్రధాన ప్రతిపక్షానికి ఉంది. రాయచోటి అభివృద్ధిని అందరూ దోచుకుని పోతుంటే ఆపే నాథుడే కరువయ్యాడు. కనురెప్ప కాటేస్తే కాపెవరు కంటికి అంటూ ఆయన శ్రీ శ్రీ సాహిత్యాన్ని అందించారు. ఈ దీక్షలకు కార్మిక, కర్షక, శ్రామిక, విద్యార్థి, వ్యాపార, ఉద్యోగుల సంఘాలన్నీ మద్దతు తెలిపి ప్రత్యేక జిల్లా కోసం పోరాడుదాం రండి. సమిష్టి కృషితో పోరాడితే సాధించలేనిది ఏదీ లేదు అని చెప్పారు. అనంతరం దీక్షా శిబిరానికి విచ్చేసి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించిన రాష్ట్ర పెన్షనర్అసోసియేషన్ కార్యదర్శి రెడ్డయ్య మాట్లాడుతూ రాయచోటి జిల్లా కేంద్రం ఇతర ప్రాంతానికి తరలి వెళ్లడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాయచోటి మరో 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. ఎలక్ట్రికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అస్లాం, సురేష్‌ల ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి షాజహాన్, ఆఫీస్, రెడ్డి గణేష్, ఆప్తాబ్, ఓబుల్ రెడ్డి, నాదర్ బేగ్, రెడ్డయ్య గాలి రాజా, ఫకరుద్దీన్, శివకుమార్, అంజిబాబులు పాల్గొన్నారు. జిల్లా వేరే ప్రాంతానికి తరలించి పేద కార్మికుల పొట్టలు కొట్టిన ప్రభుత్వం నిర్ణయం మార్చుకొని జిల్లా కేంద్రంగా రాయచోటిలో కొనసాగించాలి. లేనిపక్షంలో 14 మండలాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వానికి వారు డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్, కార్యదర్శులు సెక్రటరీ అమీర్, ఖాదర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, శ్రేణులు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకగా

## నిత్యవసర, మద్యం ధరల పెంపు

### కూటమి ప్రభుత్వం పై రాచమల్లు ధ్వజం

**ప్రొద్దుటూరు, జనవరి 14, ప్రభాతవార్త**



రాష్ట్రంలో సంక్రాంతి కానుకగా మద్యం ప్రియులకు మద్యం ధరల పెంపు మహిళలకు నిత్యవసర ధరల పెంపుతో కూటమి ప్రభుత్వం భారం మోపి ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన హామీలకు విరుద్ధంగా ప్రస్తుతం సంక్రాంతి కానుకగా నిత్యావసర సరుకుల, మద్యం ధరలను పెంచడం దారుణమని విమర్శించారు. రానున్న సంక్రాంతి పండుగ కు కూటమి ప్రభుత్వం ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు, మరో వైపు మద్యపాన ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. గతంలో ఎన్నికల ముందు నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని, మద్యపాన ధరలు తగ్గించటంతో పాటు నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని తెలిపి అందుకు వ్యతిరేకంగా ప్రస్తుతం ధరల పెంపు కల్తీ మద్యం తయారు చేసే పరిశ్రమలు ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.

### సీఐ శ్రీరామ్ పనితీరు అభినందనీయం

ఇటీవల వన్ టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరామ్ అవినీతికి తావు లేకుండా రాజకీయ పార్టీలకు కొమ్ము కాయకుండా ప్రజల పక్షాన పని చేస్తున్న తీరు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కొనియాడారు. వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలోని 6 బ్రాందీ షాపులు సమయ పాలన, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసి, ఎమ్మెల్యే అనూనయులకు కూడా రూల్స్ తప్పనిసరి చేయడం ఆనందకరమన్నారు. ఆయన లాగా మిగిలిన పోలీసు స్టేషనుల సిఐలు వారి విధులు ఎవరికీ తలొగ్గకుండా నిర్వర్తించాలని కోరారు.

## డాక్టర్ రెడ్డి భాషాకు ఐకాన్ ఆఫ్ హెల్త్ కేర్ 2026 అవార్డు

**మదనపల్లె క్రైమ్, జనవరి 13 ప్రభాతవార్త.**



మదనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు రెడ్డి భాషాను అరుదైన గౌరవం వరించింది. వైద్య రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రముఖ వార్తా సంస్థ టైమ్స్ ఆఫ్ ఇండియా ఐకాన్ ఆఫ్ హెల్త్ కేర్ 2026 అవార్డుకు ఎంపిక చేశారు. విజయవాడలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా డాక్టర్ రెడ్డి భాషా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో సైతం అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను గుర్తించి గౌరవించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయి అవార్డు సాధించిన డాక్టర్ రెడ్డి భాషాకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, విజయభారతి స్కూల్ చైర్మన్ డాక్టర్ ఎన్. సేతు, బిజెపి నాయకులు ఆకుల కృష్ణమూర్తి, డాక్టర్ అజుముతుల్లా ఖాన్, బర్నేపల్లి రవికుమార్, రాజ్ భవన్ రాజా తదితరులు డాక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతిష్టాత్మక ఇంటర్న షిప్కు మీట్స్ విద్యార్థుల ఎంపిక



**కురబలకోట జనవరి 13 ప్రభాతవార్త**

కురబలకోట మండలం అంగళ్లు గ్రామానికి సమీపంలోని మీట్స్. డీమ్డ్ .టు. బి .యూనివర్సిటీ చెందిన బి.టెక్.చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పదిమంది ప్రతిష్టాత్మక ఇంటర్నెట్ షిప్ కు ఎంపికైనట్లు యూనివర్సిటీ వైస్ .ఛాన్సర్ .డాక్టర్. సి .యువరాజ్ తెలిపారు. ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ,డి.ఆర్ .డి .ఓ ,భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ,రక్షణ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన వేసవి శిక్షణ ఇంటర్ షిప్ ప్రోగ్రాం కు విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న సి.ఏ.ఈ విభాగం నుంచి ముగ్గురు ఈ.సీ.ఈ నుంచి నలుగురు మరియు మెకానికల్ నుంచి ముగ్గురువిద్యార్థులు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జూన్ వరకు ఇంటర్నెట్ షిప్ లో కొనసాగుతారని ఆయన తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ పి .రామనాథన్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్., పీ.,ఎం .బాలాజీ తదితరులు అభినందించారు.

## అభివృద్ధి ఒక వైపు మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు

**పులివెందుల జనవరి 13 ప్రభాత వార్త :**

కూటమి ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధిని మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ఉందని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి అన్నారు. మంగళవారం సింహాద్రిపురం మండల కేంద్రంలోని తన స్వగృహంలో నియోజవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజవర్గ వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ప్రజా దర్బార్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సూచనలు అందజేశారు. ప్రజల నమ్మకానికి నిలబడటం, వారికి అందుబాటులో ఉండి వేగంగా స్పందించడం ప్రజాప్రతినిధిగా నా కర్తవ్యమని భావిస్తూ, ప్రతి పిటిషన్‌ను అత్యంత బాధ్యతతో స్వీకరించారు. ఇంచార్జ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషిని ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

### ప్రథమ, ద్వితీయ విజేతలుగా కావలపల్లి, కోటపల్లి జట్లు



విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న ఎఎంసి చైర్మన్ పురం రామమూర్తి

**పీలేరు జనవరి 13 ప్రభాతవార్త:**

పీలేరులో పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. హోరాహోరీగా జరిగిన క్రికెట్ పోటీలలో 14 జట్లు పాల్గొన్నాయి. మంగళవారం పట్టణంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ యువతలో ఐక్యత, క్రీడా స్ఫూర్తిని నింపడానికి ఇలాంటి క్రీడలను నిర్వహించుకోవడం తమ వంతు బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో పీలేరు మండలంలోని కావలిపల్లి శ్రీహరి జట్టు విన్నర్ గా నిలిచింది. అలాగే స్థానిక కోటపల్లికి చెందిన చైతన్య జట్టు రన్నర్ స్థానాన్ని సొంతం చేసుకుంది. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.20 వేలను పీలేరు ఎఎంసి చైర్మన్ పురం రామమూర్తి, డైరెక్టర్లు కిషోర్ నాయుడు, కలప రవి లు అందించారు. ద్వితీయ బహుమతి రూ.15 వేలను కోటపల్లి యల్లంపల్లి శ్రీనాథ రెడ్డి, నారె సతీష్ రెడ్డి లు అందించారు. ఆర్గనైజర్ చైతన్య, రెడ్డి, శ్రీహరి, వెంకటరత్నం ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఐపిఎల్‌ను తలపించిన కెపిఎల్

### -హోరాహోరీ పోరులో పివిపి ఘన విజయం

**రాజులూరు(చౌడేపల్లి), జనవరి 13 ప్రభాతవార్త**



మూడు రోజులపాటు దాదేపల్లి వద్ద నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటు మంగళవారంతో ముగిసింది. చివరి రోజున ఎర్రపల్లి పివిపి, శెట్టిపేట ఎంకెవైఐ చితాస్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. క్షత్రియ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ఐపిఎల్ క్రికెట్‌ను తలపించేలా ఆటగాళ్ళు రెచ్చిపోయారు. ఈ పోరులో ఎర్రపల్లి పివిపి విజయం సాధించి ట్రోఫీని ఎగరేసుకు పోయింది. అదే విధంగా మహిళల త్రోబాల్ విభాగంలో బెంగళూరు వనితలు గెలిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో క్షత్రియ పెద్దలు ప్రసంగిస్తూ క్షత్రియులు క్రీడల్లో రాణించాలన్నారు. యేటా సంక్రాంతి రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడ విద్యనభ్యసించి వేరొక చోట కొలువులు చేస్తున్న తమను సంక్రాంతి పండుగ కలిపిందని ఆనందం వ్యక్తం చేసారు. క్షత్రియ యువతీ, యువకులు సామాజిక సేవలో పాల్గొనాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. క్షత్రియ యువకులు ఆడిన క్రికెట్ టోర్నమెంటు ను స్థానికులు ఆసక్తిగా తిలకించారు. మొదటి బహుమతి ఎర్రపల్లి పివిపికి దివ్యశ్రీ డెవలపర్స్ ఎన్. భాస్కర్‌రాజు ట్రోఫీతోపాటు రూ. లక్ష, ద్వితీయ బహుమతిని శెట్టిపేట ఎంకెవైఐ చితాస్‌కు కొత్తవీరపల్లి ఎన్.పురుషోత్తమ రాజు రూ. 75వేలు, తృతీయ బహుమతి రూ. 50వేలు తానాఇండ్లు థండర్స్‌కు ఎంఎస్ ఇన్‌ఫ్రా అధినేత ఎం.సుదర్శనరాజులందించారు. మహిళల త్రోబాల్ మొదటి బహుమతిగా రూ. 50వేలు లోకేశ్వర్‌రాజు, ద్వితీయ బహుమతి రూ. 30వేలు ఎర్రపల్లి కోసూరు రవిరాజులందించారు. అంతే కాకుండా ఆటలో ప్రతిభ కనబరచిన వారికి ప్రతిభా అవార్డులు, నగదు బహుమతులు, టీవీలు, ల్యాబ్‌ట్యాబ్‌లు, ఆర్గనైజర్లకు మొబైల్ ఫోన్లందించారు. జయచంద్రరాజు, సునీల్‌రాజు, వై.శ్రీనివాసరాజు, ఎస్.పురుషోత్తమరాజు, ఎం.సుదర్శనరాజు, ఎన్.పురుషోత్తరాజు, అనిల్‌కేశ్యామరాజు, ఎస్.శ్రీనివాసరాజు, సుబ్రమణ్యం(మణి) వై.శ్రీనివాసరాజు, ఎస్.పురుషోత్తమరాజు, సుకుమార్‌రాజు, బాలకురపల్లి సుకుమార్‌రాజు, నవీన్‌కేశ్యామరాజు, శ్రీదర్‌రాజు(గిరి), వెంకటేష్‌రాజు, సుబ్రమణ్యంరాజు, మాదిరాజు పతిరాజు, భక్తవత్సలరాజు, నారాయణరాజు, చౌడేపల్లి, పుంగనూరు, బెంగళూరుకు చెందిన క్షత్రియ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**మైదుకూరు, జనవరి 13, ప్రభాతవార్త:**



యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర తెలిపారు. సంక్రాంతి ఉత్సవాలలో పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మూడు రోజులు పాటు నిర్వహించిన కబడ్డీ క్రీడ పోటీల్లో మొత్తం 20 టీం జట్లు పాల్గొన్నారు.మంగళవారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో పురపాలక పరిధిలోని గొల్లపల్లె రాయల్ టీం జట్టు విజేతగా నిలవగా,కాజీపేటకు చెందిన టీం సెవెన్ జట్టు రన్నర్‌గా, దువ్వూరికి చెందిన భాష టీం జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు వరుసగా 20 వేలు, 10 వేలు, 5 వేలు నగదు బహుమతిగా అందజేశారు.

## ప్రొద్దుటూరు విద్యార్థిని సాహిత్య ప్రతిభ...

**ప్రొద్దుటూరుఅర్బన్, జనవరి 13, ప్రభాత వార్త**

భారతీయ యువ పార్లమెంట్-2026లో పట్టణానికి చెందిన మోరే వెంకట సాహిత్య జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా భారతీయ యువ పార్లమెంట్ 2026లో ఘనవిజయం సాధించారు. దేశవ్యాప్తంగా ఎంపికైన ప్రతినిధుల మధ్య సాహిత్య ఆంధ్రప్రదేశ్ తరపున ఆకట్టుకునే ప్రసంగం చేసి,"మహిళల భద్రత" అనే అంశంపై తన దృక్పథాన్ని ప్రతిపాదించారు. భారత మాజీ కేబినెట్ మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ, ఇతర కేంద్ర మంత్రులు, ప్రతిష్టాత్మక డెలిగేట్లు హాజరైన ఈ వేదికపై సాహిత్య ప్రసంగం ప్రశంసల వర్షం కురిపించింది. తన స్ఫూర్తిదాయక ఆలోచనలు, నిశితమైన పరిశీలనతో ఆమె ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేదికలో ఆమె న్యాయ వ్యవహారాల మంత్రిత్వ శాఖను ప్రతినిధ్యం వహించే గౌరవం దక్కించుకున్నారు. అంతేకాదు, భారతీయ యువ పార్లమెంట్ 2026 బ్రాండ్ అంబాసడర్‌గా ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశవ్యాప్తంగా టాప్ 5 రాష్ట్రాల్లో స్థానం పొందడం సాహిత్య ప్రదర్శనకే ప్రతిఫలమని నిర్వాహకులు అభినందించారు ప్రతీ మహిళ భయంలేని భవిష్యత్తు కోసం చట్టం కేవలం పుస్తకాల్లో కాకుండా, ప్రజల మనసుల్లో ఉండాలని సాహిత్య తన ప్రసంగంలో పేర్కొంది. సాహిత్య ప్రస్తుతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో శిక్షణ పొందుతున్నారు. అంకితభావం, ప్రతిభ, ప్రజాభిముఖ ఆలోచనలతో జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన ఆమె, యువతకు ఆదర్శంగా నిలిచారు.



## సిద్ధవటం కోటలో ఉత్సవాలు నిర్వహించాలని వినతి

**సిద్ధవటం జనవరి 13 ప్రభాతవార్త**



సిద్ధవటం కోటలో ఉత్సవాల నిర్వహించాలని పడిపోయిన కోట గోడల్ని పునర్నిర్మించి సిద్ధవటం కోట చుట్టూ ఉన్న కందకములో ఉన్న తుమ్మ చెట్లను తొలగించి సుందరంగా తీర్చిదిద్ది పర్యాటకుల కొరకు నిరుపయోగంగా ఉన్న మూత్రశాలను తిరిగి యాత్రికులకు అందుబాటులోకి తీసుకొని రావాలని యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి సిద్ధవటం కోట ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేపించాలని పర్యాటకులు పెరిగేలాగా కృషి చేయాలని వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు కు వినతి పత్రాన్నిపత్రాన్ని ఇవ్వడమైనది ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల జనసేన నాయకుడు కొట్టే రాజేష్, పసుపులేటి కళ్యాణ్ మరియు అరవింద్ కుమార్ పాల్గొన్నారు.

## సమాజ భాగస్వామ్యంతోనే జ్వరాల నియంత్రణ

**సధుం జనవరి 13 ప్రభాతవార్త**

సమాజ భాగస్వామ్యం తోనే దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్గున్యా,మెదడువాపు జ్వరాలను నియంత్రణ మరియు వ్యాప్తి ని అరికట్టవచ్చు అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. మండలం లోని పీ. గాండ్ల పల్లి గ్రామం లో స్థానిక పి. హెచ్. సి వైద్యులు డాక్టర్ చరణ్ ఆధ్వర్యంలో సిబ్బంది తో కలసి ఇంటింటి, జ్వరాలు,లార్వా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం. ఇటీవలే ప్రభుత్వం మలేరియా వ్యాధిని నోటిఫైయబల్ డిసీస్‌గా గుర్తించిందన్నారు.తీవ్ర జ్వరం, చలి, తలనొప్పి, నీరసం, వాంతులు, వికారం, కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం, శరీరంపై దద్దులు, రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయనీ చెప్పారు. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని, సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదనీ అన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. నినాదాలు చేస్తూ ప్లేకార్డ్స్ మరియు బ్యానర్స్ ప్రదర్శన చేస్తూ ర్యాలీ నిర్వహించారు .దోమల నియంత్రణ కు స్ప్రేయింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్, ఆరోగ్య పర్యవేక్షకులు నీలకంఠ, సి.హెచ్.ఓ. శివాని, ఏ.ఎన్. ఎమ్. శారదా, ఆశా కార్యకర్త భాగ్యలక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటాలి

### - జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు

**నందలూరు, జనవరి 13 ప్రభాతవార్త :**

ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని చాటాలని రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నాగిరెడ్డిపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని సూచించారు. నేటి కాలంలో యువత ఎక్కువగా సెల్‌ఫోన్‌లకే పరిమితమై క్రీడా మైదానాలకు దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలు ఆడడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, మంచి ఆరోగ్యం అలవడుతాయని పేర్కొన్నారు. కావున యువత ప్రతి ఒక్కరూ క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మారమ్మని శ్రీనివాసులు, బాలాంజనేయులు, శివశంకర్‌తో పాటు క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.



## ప్రమాదాల నివారణే మన అందరి ధ్యేయం

**పీలేరు జనవరి 13 ప్రభాతవార్త:**

ప్రమాదాల నివారణ మనందరి ధ్యేయం అని ఎంవీఐ విజయకుమారి అన్నారు. మంగళవారం స్థానిక ఎంవీఐ కార్యాలయంలో 37 జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహన చోదకులు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. సెల్ఫోన్లో మాట్లాడతూ, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ద్విచక్రవాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ప్రమాణాలు నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రోడ్డు నియమాలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షీ సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి మ్మ, రాయల సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంవిఐ విజయ్ కుమారి